# గులాబీ జెండా ఎగురవేయాలి

- జడ్పీ ఫ్లోర్‌లీడర్ పెద్ది స్వప్న
- నర్సంపేట, నల్లబెల్లి మండలాల్లో ప్రచారం

నర్సంపేట రూరల్, నవంబర్ 19: నియోజకవర్గంలో గులాబీ జెండాను ఎగురవేయాలని జడ్పీ ఫ్లోర్‌లీడర్ పెద్ది స్వప్న ప్రజలను కోరారు. మండలంలోని నాగుర్లపల్లి, మాదన్నపేట, దాసరిపల్లి, కమ్మపల్లిలో ఆదివారం నాయకులు, కార్యకర్తలతో కలిసి ఇంటింటా ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకు ఓటు వేసి బీఆర్ఎస్ అభ్యర్థి పెద్ది సుదర్శన్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. ఆమె మాట్లాడుతూ ఎమ్మెల్యే పెద్ది సీఎం కేసీఆర్ సహకారంతో నర్సంపేట నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశారని తెలిపారు. మరోసారి ఆశీర్వదిస్తే మరింత అభివృద్ధి చేస్తారని కోరారు. బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు నామాల సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి ఈర్ల నర్సింహరాములు, సర్పంచ్‌లు మొలుగూరి చంద్రమౌళి, వల్లుబెల్లి రంగారెడ్డి, ఎంపీటీసీలు ఊడ్గుల రాంబాబు, వల్లుబెల్లి విజయ-ప్రతాప్‌రెడ్డి, రైతు సమితి మండల కన్వీనర్ మోతె జయపాల్‌రెడ్డి, క్లస్టర్ ఇన్‌చార్జిలు మచ్చిక నర్సయ్య గౌడ్, కట్ల సుదర్శన్‌రెడ్డి, కడారి కుమారస్వామి, మాజీ సర్పంచ్‌లు ఆకుతోట కుమారస్వామి, వల్లాల ఉషశ్రీ-కర్ణాకర్‌గౌడ్ ఉన్నారు.



నల్లబెల్లి: రంగాపురంలో పెద్ది తరఫు ప్రచారంలో మాట్లాడుతున్న జడ్పీ ఫ్లోర్‌లీడర్ స్వప్న

### విజన్ ఉన్న నేత 'పెద్ది'

నల్లబెల్లి: అభివృద్ధిలో విజన్ ఉన్న నేత పెద్ది సుదర్శన్‌రెడ్డిని ప్రజలు మరోసారి గెలిపించాలని జడ్పీ ఫ్లోర్‌లీడర్ పెద్ది స్వప్న అన్నారు. మండలంలోని రంగాపురం, ధర్మారావుపల్లి గ్రామాల్లో బీఆర్ఎస్ అభ్యర్థి పెద్ది గెలుపు కోసం ఇంటింటా ప్రచారం చేశారు. ఆమెకు మహిళలు మంగళహారతులు ఇచ్చి బొట్టుపెట్టి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఆమె మాట్లాడుతూ సీఎం కేసీఆర్ సహకారంతో ఎమ్మెల్యే పెద్ది కోట్లాది రూపాయల నిధులు మంజూరు చేయించి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశారని తెలిపారు. ప్రధానంగా విద్య, వైద్య రంగాలను అభివృద్ధి చేస్తూనే పాకాల, మాదన్నపేట, రంగాయచెరువులకు గోదావరి జలాలు తరలించి సస్యశ్యామలం చేశారని చెప్పారు. అనేక మంది నిరుపేదలకు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా నిధులు మంజూరు చేయించారని వివరించారు. అన్ని గ్రామాలకు వంద శాతం సీసీ, తారు రోడ్లు వేయించారని తెలిపారు. కానీ నేడు అభివృద్ధి నిరోధకులు సాధ్యం కాని హామీలతో ఓట్ల కోసం వస్తున్నారని, ఎలాంటి ప్రలోభాలకు లోను కాకుండా కారు గుర్తుకు ఓటు వేసి పెద్దిని అధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు. సర్పంచ్ చీకటి ప్రకాశ్, మండల ఎన్నికల మహిళా ఇన్‌చార్జి గోనె శ్రీదేవి, నాయకులు దేవేందర్, గోనె రాంబాబు, బట్టు సాంబయ్య, సురేందర్‌నాయక్, రాము నాయక్, గోల్యానాయక్, సమ్మయ్యనాయక్ పాల్గొన్నారు.



నర్సంపేట రూరల్: ప్రచారంలో చేపలు తూకం వేస్తూ ఓటు అభ్యర్థిస్తున్న జడ్పీ ఫ్లోర్‌లీడర్ పెద్ది స్వప్న




## ఆపద్బాంధవుడు 'పెద్ది'కే మా ఓటు

నల్లబెల్లి, నవంబర్ 19: ఎన్నికల సమయంలో బీఆర్ఎస్ అభ్యర్థి పెద్ది సుదర్శన్‌రెడ్డిపై ప్రజలు కృతజ్ఞత ప్రకటిస్తున్నారు. మండల కేంద్రానికి చెందిన నిరుపేద దళితురాలు ఈదునూరి నీలిమకు కరోనా సోకగా వైద్యానికి ఆర్థిక స్థోమత లేకపోవడంతో పరిస్థితి విషమించింది. ఈ క్రమంలోనే ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి కరోనా బాధితుల కోసం నర్సంపేట పట్టణంలో సొంత ఖర్చుతో ఐసొలేషన్ సెంటర్ ఏర్పాటు చేశారు. నీలిమ గురించి తెలుసుకున్న ఎమ్మెల్యే ఐసొలేషన్ సెంటర్‌కు తరలించి మెరుగైన వైద్యం చేయించారు. దీంతో కృతజ్ఞతగా 'కరోనా కష్టకాలంలో తమ కుటుంబ సభ్యులను కాపాడిన ఆపద్బాంధవుడు పెద్ది సుదర్శన్‌రెడ్డి కారు గుర్తుకే తమ ఓటు' అని తమ ఇంటి గేటుకు ఫ్లెక్సీ కట్టారు. ఈ ఫొటో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. కాగా, కరోనా కష్టకాలంలో ఎమ్మెల్యే పెద్ది ఐసోలేషన్ సెంటర్ ఏర్పాటు చేసి, 1500 మంది బాధితులకు వైద్యం చేయించారు.



గులాబీ కండువాలు కప్పుతున్న పార్టీ మండల ఉపాధ్యక్షుడు అల్లి రవి

## బీఆర్ఎస్‌లో చేరికలు

నర్సంపేట రూరల్, నవంబర్ 19: బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై చాలామంది పార్టీలో చేరుతున్నారని ఆ పార్టీ మండల ఉపాధ్యక్షుడు అల్లి రవి, మాజీ ఎంపీటీసీ గడ్డం కొమురయ్య అన్నారు. మండలంలోని గురిజాలకు చెందిన సార సాంబయ్య, డ్యాగల వినోద్, బలుకా హరీశ్‌తోపాటు మరికొందరు ఆదివారం బీఆర్ఎస్‌లో చేరారు. వారికి గులాబీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. వారు మాట్లాడుతూ బీఆర్ఎస్‌తోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని ప్రజలు నమ్ముతున్నారని వారు తెలిపారు. సర్పంచ్ గొడిశాల మమత, ఎంపీటీసీ బండారు శ్రీలత, రైతు సమన్వయ సమితి గ్రామ కన్వీనర్ అన్న కోమల-రాజమల్లు, రాజ్‌కుమార్, రమేశ్ ఉన్నారు.



నర్సంపేట 23వ వార్డులో ప్రచారం చేస్తున్న కౌన్సిలర్ ఇందిర

## కాంగ్రెస్ పార్టీకే గ్యారెంటీ లేదు

నర్సంపేట, నవంబర్ 19: కాంగ్రెస్ పార్టీకే గ్యారెంటీ లేదని, ఆ పార్టీ ఇస్తున్న గ్యారెంటీలను ప్రజలు నమ్మితే మోసపోతారని మున్సిపల్ చైర్‌పర్సన్ గుంటి రజినీ కిషన్, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు నాగెల్లి వెంకటనారాయణ గౌడ్ అన్నారు. ఆదివారం నర్సంపేట పట్టణంలో బీఆర్ఎస్ అభ్యర్థి పెద్ది సుదర్శన్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ ఇంటింటా ప్రచారం నిర్వహించారు. వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే పెద్ది చేస్తున్న అభివృద్ధిని చూసి ప్రజలు ఓటు వేయాలని కోరారు. నర్సంపేట నియోజకవర్గంలో గతంలో జరుగని అభివృద్ధి జరిగిందని అన్నారు. రెండోసారి గెలిపిస్తే రెట్టింపు అభివృద్ధి జరుగుతుందన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్ ఇందిరా రాంబాబు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్‌తోనే బంజారాల అభివృద్ధి సాధ్యం

నల్లబెల్లి, నవంబర్ 19: బీఆర్ఎస్ ప్రభుత్వంతోనే బంజారాల అభివృద్ధి సాధ్యమవుతుందని ఓడీసీఎంఎస్ చైర్మన్ గుగులోత్ రామస్వామీనాయక్ అన్నారు. బీఆర్ఎస్ అభ్యర్థి పెద్ది సుదర్శన్‌రెడ్డి గెలుపే లక్ష్యంగా మండలంలోని లక్ష్మితండాలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఈ ప్రాంతంలో ఎన్నో ఏళ్లుగా బంజారా గిరిజనులు పోడు భూములపై ఆధారపడి జీవిస్తున్నారని, ఈ క్రమంలో రైతులు ఫారెస్టు అధికారులతో వేధింపులకు గురవడంతోపాటు కేసుల పాలయ్యారని, దీంతో సీఎం కేసీఆర్ బంజారాలపై కేసులను ఎత్తి వేసి, పోడు పట్టాలను అందించారని తెలిపారు. ప్రధానంగా ఎమ్మెల్యే పెద్ది కృషితో గిరిజన, బంజారాల పోడు రైతులకు ఎక్కువ సంఖ్యలో పట్టాలను పంపిణీ చేసినట్లు పేర్కొన్నారు. పెద్ది సుదర్శన్‌రెడ్డి ఎమ్మెల్యేగా గెలుపొందాక రంగాయచెరువులోకి గోదావరి జలాలతో నింపడం వల్ల రెండు పంటలు పండుతున్నాయని తెలిపారు. భూగర్భ జలాలు పెరగడంతో బావులు, బోర్ల కింద పోడు భూముల్లో గిరిజనులు బంగారాన్ని పండిస్తున్నారని వివరించారు. పెద్దిని అధిక మెజార్టీతో గెలిపించుకోవాలని కోరారు. సర్పంచ్ లావుడ్య తిరుపతినాయక్, డాక్టర్ ఉదయ్‌సింగ్, ఎల్‌హెచ్‌పీహెచ్ నాయకులు జగన్, భద్రునాయక్, శ్రీనునాయక్, హుస్సేన్‌నాయక్, సాయన్న, చందర్, బీక్యానాయక్, వాల్యా పాల్గొన్నారు.



లక్ష్మితండాలో ప్రచారంలో ఓడీఎంఎస్ చైర్మన్ రామస్వామినాయక్



మహేశ్వరంలో ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు



రాములునాయక్‌తండాలో క్లస్టర్ బాధ్యుల ప్రచారం



లక్నేపల్లిలో ఓటు అభ్యర్థిస్తున్న ముస్లింలు

# ముమ్మరంగా బీఆర్ఎస్ ప్రచారం

నర్సంపేట రూరల్, నవంబర్ 19: బీఆర్ఎస్ ప్రచారం ముమ్మరంగా కొనసాగుతోంది. కారు గుర్తుకు ఓటు వేసి అభ్యర్థి పెద్ది సుదర్శన్‌రెడ్డిని గెలిపించాలని పార్టీ శ్రేణులు ఆదివారం మండలంలోని అన్ని గ్రామాల్లో ప్రచారం చేశారు. గురిజాలలో సర్పంచ్ గొడిశాల మమత, ఎంపీటీసీ బండారి శ్రీలత, ఉప సర్పంచ్ మంచిక హరీశ్, బీఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు అల్లి రవి, క్లస్టర్ ఇన్‌చార్జిలు మోటూరి రవి, గొడిశాల సదానందంగౌడ్, బండారి రమేశ్, పత్రి కుమారస్వామి, అన్న కోమల-రాజమల్లు, రాజ్‌కుమార్, రాజు ఇంటింటా ప్రచారం చేశారు. లక్నేపల్లిలో సర్పంచ్ గొడిశాల రాంబాబుగౌడ్, ఎంపీటీసీ ఉల్లేరావు రజిత, మాజీ ఎంపీటీసీ పరాచికపు శ్యాంసుందర్, ఉప సర్పంచ్ పరాచికపు సంతోశ్, పార్టీ గ్రామ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పాత్కాల కొమ్మాలు, బారపాక భాస్కర్, గొడిశాల అశోక్, మాజీ ఎంపీటీసీ పిండి నరేందర్, దిలీప్ ఆధ్వర్యంలో గ్రామంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. మ్యానిఫెస్టో పోస్టర్‌ను ప్రజలకు అందించి బీఆర్ఎస్ బలపర్చిన ఎమ్మెల్యే అభ్యర్థి పెద్దిని గెలిపించాలని కోరారు. మహేశ్వరంలో క్లస్టర్ ఇన్‌చార్జి మోతె పద్మనాభరెడ్డి, యూత్ కన్వీనర్ పిన్నింటి దేవేందర్‌రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు మచ్చిక రాజుగౌడ్, పార్టీ గ్రామ అధ్యక్షుడు చేరాల గోవర్ధన్, ఐలయ్యలతోపాటు పలువురు కార్యకర్తలు ఇంటింటా ప్రచారం చేపట్టారు. రాములునాయక్‌తండాలో క్లస్టర్ ఇన్‌చార్జిలు మోతె జయపాల్‌రెడ్డి, కట్ల సుదర్శన్‌రెడ్డి, మాజీ సర్పంచ్ ఆంగోత్ సుధాకర్‌లాల్ ఆధ్వర్యంలో ప్రచారం చేశారు.



గురిజాలలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు